ప్రజాశక్తి

సోమవారం 19 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అమెరికాలో ముండ్లమూరు వాసి మృతి

- ఈత కొడుతుండగా అస్వస్థతకు గురైన వైనం
- వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి

ప్రజాశక్తి- ముండ్లమూరు

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ముండ్ల మూరు గ్రామానికి చెందిన ఓ స్టాఫ్‌వేర్ ఉద్యోగి అనారోగ్యంతో మృతిచెందాడు. భారత కాలమాన ప్రకారం శనివారం సాయంత్రం ఆయన మృతి చెందాడు. ముండ్లమూరు గ్రామానికి చెందిన దొద్దాల బుచ్చిబాబు (40) కాలిఫోర్నియా స్టాఫ్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. వీకెండ్ కావడంతో ఫ్యామిలీతో కలిసి సరదాగా బీచ్‌కు వెళ్లాడు. అక్కడ తన కుమారుడితో కలసి కొలనులో ఈత కొట్టాడు. కొద్దిసేపటి తర్వాత కుమారుడిని బయటకు పంపి బుచ్చిబాబు ఒక్కడే ఈత కొడుతూ అస్వస్థతకు గురయ్యాడు. గమనించి కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అమెరికాలో తమ కుమారుడు చనిపోయినట్లు తలి దండ్రులకు సమాచారం అందటంతో వారు బోరు విలపించారు. తమ కుమారుడి మృదేహాన్ని వీలైనంత త్వరగా సొంత గ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

బుచ్చిబాబు (ఫైల్)

గొట్టిపాటి లక్ష్మి పరామర్శ

టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మృతుడు బుచ్చిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతి తెలిపారు. అనంతరం ఐటి మంత్రి లోకేష్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. అమెరికా రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి బుచ్చిబాబు మృతదేహం ముండ్లమూరుకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అమెరికాలోని తానా సభ్యులతో గొట్టిపాటి లక్ష్మి ఫోన్‌ద్వారా మాట్లాడారు.

'వెలిగొండ' కు నిధులే పెద్దగుదిబండ

- రూ.1,375 కోట్లు విడుదల చేస్తేనే ముందుకు
- భూసేకరణ,పరిహారం,పునరావాసం పెండింగ్
- ప్రాజెక్టు ప్రారంభించినా ముంపుగ్రామాలు అక్కడే

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎజండాగా మారింది. ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకుండానే అప్పటి సిఎం జగన్‌మోహన్ రెడ్డి హడావిడిగా ప్రారంభించారు. ఎన్నికల్లో లబ్ధికోసం ఈపని చేసినా ఫలితం మాత్రం దక్కలేదు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయలేదని ఎన్నికల్లో విమర్శించిన టిడిపి అధినేత చంద్రబాబుకు ఇపుడు దాన్ని పూర్తిచేయడం భవిష్యత్ కర్తవ్యంగా మారింది. ప్రాజెక్టు నిర్మాణం దాదాపుగా పూర్తయింది. నిధులతో కూడిన పనులే పెండింగ్‌లో ఉన్నాయి. శ్రీశైలం రిజర్వాయర్ నిండింది. మిగులు జలాలు గేట్లు ఎత్తేసి సాగర్‌కు వదిలారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్ల వచ్చే అవకాశాన్ని ఈ ఏడాది కోల్పోయాం. కారణం రిజర్వాయర్‌లోనే 11 ముంపు గ్రామాలున్నాయి. వాటిని ఖాళీచేయించాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం, కాలనీల ఏర్పాటు వంటివి పూర్తి చేయంలేదుం. దీంతో అక్కడే నిర్వాసితులు నివాసం ఉంటున్నారు. వారికి ఇవ్వాల్సినవి ఇచ్చేసి బయటకు పంపితే ఈఏడాది శ్రీశైలం నుంచి వెలిగొండకు నీళు వచ్చేవి. సొరంగాల్లో ఒకటి పూర్తయింది. రెండోదాని పనులు జరుగుతున్నాయి. లైనింగ్ పనులు జరగాల్సిఉంది. వాటిని కూడా అసంపూర్తిగానే వదిలేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఇంకా పూర్తిగా దృష్టి సారించలేదు. ఎన్నికల్లో గెలిచాక జిల్లా నేతలు అందరూ వెలిగొండపైనే మాట్లాడారు. మంత్రి వీరాంజనేయస్వామి కూడా వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి రైతులకు నీళ్లిస్తామని ప్రకటించారు. విజయోత్సవసభలో ఇదే ప్రధానంగా ప్రకటించారు. ఇపుడు దీన్ని ఎలా ముందుకు తీసుకు పోవాలన్నదే ఎజండాగా మారింది. అన్నిటికీ మూలమైన నిధులదే ఇపుడు పెద్ద గుదిబండగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది. ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఇంకా సూపర్‌సిక్స్ పథకాలూ అమలులోకి రాలేదు. ఎన్నికల మేనిఫెస్టోనే ఇంకా అమలులో పెట్టలేదు. దీంతో వెలిగొండకు అవసరమైన భారీ మొత్తంలో ఇప్పటికిప్పుడు ▶ 2లో

నత్తే నయం

- పూర్తికాని ప్రభుత్వ భవనాల నిర్మాణం
- విడుదల కాని రూ.38 కోట్ల బకాయిలు
- బిల్లులు రాక గగ్గోలు పెడుతున్న గుత్తేదారులు

నిర్మాణం పూర్తికాని ప్రభుత్వ భవనం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

గత వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణం అగమ్యగోచరంగా తయారైంది. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం వందలాది భవనాలు మంజూరు చేసింది. వాటి నిర్మాణాలు అరకొరగా పూర్తయ్యాయి. కొన్ని భవనాల నిర్మాణాలు నేటికీ ప్రారంభం కాలేదు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి. సచివాలయ వ్యవస్థను కుదిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పూర్తయిన, వివిధ దశల్లో ఉన్న భవనాలను వినియోగంలోకి తెచ్చే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. బకాయిలు రూ.38 కోట్లకు చేరాయి. అవి ఎప్పుడు విడుదల అవుతాయో అర్థం కాని పరిస్థితి ఉంది.

పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచనతో వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. అందులో భాగంగా సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీల్లోని జనాభా ఆధారంగా జిల్లాలో మొత్తంగా 1,314 ప్రభుత్వ భవనాలను మంజూరు చేశారు. నిధుల మంజూరులో నెలకొన్న జాప్యం కారణంగా పనులు అంతంత మాత్రం గానే జరిగాయి. ఇప్పటి వరకూ 350 భవనాలు పూర్తయ్యాయి. 466 భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. 498 భవనాల నిర్మాణాలు అసలే ప్రారంభమే కాలేదు. బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు రద్దుల పద్దులో చేరాయి. ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు గత వైసిపి ప్రభుత్వం చెప్పడంతో అప్పటి వైసిపి ప్రజా ప్రతినిధులు, నేతలు భవనా నిర్మాణానికి పూను కున్నారు. సొంత సొమ్ముతో పాటు వడ్డీకి అప్పులు తెచ్చి భవనాల నిర్మాణాలు ప్రారంభించారు. బిల్లుల మంజూరులో త్రీవ జాప్యం చోటు చేసుకుంది. భవనాల నిర్మాణాలు ప్రారంభం అయినప్పటి నుంచి విడతల వారీగా బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. దీంతో భవనాల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఆర్థికంగా నష్టపోయారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో కొందరూ మధ్యలోనే పనులు నిలుపుదల చేశారు. జిల్లా, రాష్టస్థాయిలో నిర్వహించిన సమీక్షల్లో భవన నిర్మాణాల అంశం అధికారులకు ఇబ్బందిగా మారింది. దీంతో వారు ప్రభుత్వ భవనాల మంజూరు సంఖ్యను తగ్గిస్తూ వచ్చారు.కొన్ని భవన నిర్మాణాలను రద్దు చేశారు.

397 సచివాలయాల భవనాలు మంజూరు

జిల్లాలో రూ.154 కోట్ల నిధుల అంచనాలతో 397 గ్రామ సచివాలయాల భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 184 భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయి. 167 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 46 భవనాల నిర్మాణాలు ప్రారంభమే ▶ 2లో

ఉపాధి పనులు ప్రారంభించాలి

మంత్రి డోలాకు వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మంత్రి స్వామికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గత రెండు నెలలుగా నిలిచి పోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి గ్రామీణ పేదలను ఆదుకోవాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బందం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్వామిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కెజి.మస్తాన్, వి. మోజేష్, కె.వెంకటేశ్వర్లు ఆదివారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ఆగిపోయినందున పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగాల్సి ఉందన్నారు. ప్రతిరోజూ రెండు లక్షల మందికి పైగా జిల్లాలో పనిచేసే జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ఉపాధి పనులు ఆగిపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు గతంలో పనిముట్లు ఇచ్చే వారిని, పే స్లిప్పులు, మెడికల్ కిట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు, మజ్జిగ, మంచినీళ్లు లాంటి కనీస సౌకర్యాలు కల్పించే వారని, వాటిని పునరుద్ధరించాలని వారు కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు వారీ కనీస వేతనం రూ .600 ఇవ్వాలన్నారు. ప్రతి కూలికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని కోరారు. పేదరిక నిర్మూలనకు, పేదల చేతుల్లో కొనుగోలు శక్తి పెరగడానికి, దేశ ఆర్థిక సంక్షోభం నివారణకు ఉపాధి హామీ కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు ఏడాదికి కేటాయించాలని మేధావులు చెబుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు దొరకక పట్టణాలకు వలస పెరిగిందని ,దీనిని దష్టిలో ఉంచుకొని పట్టణాల్లో ఉన్న శివారు ప్రాంతాల్లోని పేదలకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ ▶ 2లో

మొగల్లూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు ● పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం మొగళ్లూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ, సైడ్ కాలువలు పూడిపోయినా పట్టించుకునేవారు లేరు. బస్టాండ్ సెంటర్ నుంచి బూడిదపాలెం పోయే రోడ్డు మీద సైడ్ కాలువలు లేకపోవడంతో ఇండ్లలోని నీళ్లు రోడ్డుపై నిలువ ఉండి పాచిపట్టి దోమలు ప్రబలుతున్నాయి. అలాగే రజక వీధిలోని సైడ్ కాలువలు పూర్తిగా మట్టితో నిండిపోయి మురుగునీరు ప్రవహిస్తున్నా సంబంధిత పంచాయతీ అధికారి పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని అనేకమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని గ్రామంలో సైడ్ కాలువలు నిర్మించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని పలువురు చర్చించుకుంటున్నారు.

సైడ్ కాలువలు పూడిపోవడంతో మొలిచిన గడ్డి

రజక వీధిలోని సైడ్ కాలువలో నిండిపోయిన మురుగు

బూడిదపాలెం పోయే రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

'వెలిగొండ'కు నిధులే పెద్దగుదిబండ

(మొదటిపేజీ తరువాయి)

నిధులు విడుదల చేయడం ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. 4.47లక్షల ఎకరాలకు సాగునీరు, 15.25లక్షల మంది జనాభాకు తాగునీరు అందించేందుకు ఈప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 10.79 టిఎంసిల నీటిని వినియోగించుకుని 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల జనాభాకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. రెండో దశలో 32.80 టిఎంసిల నీటిని వినియోగించుకుని 3.28లక్షల ఎకరాలకు సాగునీరు,11.25 లక్షల జనాభాకు తాగునీరు అందించాలని నిర్ణయించారు. ముంపుగ్రామాల తరలింపు, నిర్వాసితులకు ప్యాకేజీలు, భూసేకరణకు చెల్లింపులు మిగిలిపోయాయి. వీటికోసం రూ.1.964.29 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఇప్పటి వరకూ ఈ అవసరాల కోసం రూ.589.25కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకా రూ.1.375.04 కోట్లు కావాలి. వీటిని విడుదల చేస్తేనే ముందుకు పోతారు. భూసేకరణకు రూ.373.05 కోట్లు, నిర్వాసితులకు ప్యాకేజీల కోసం రూ.532.15 కోట్లు, పునరావాసం కాలనీల్లో పనుల కోసం రూ.469.84కోట్లు నిధులు కావాలి. వీటిని గత ప్రభుత్వం విడుదల చేయకుండానే ప్రాజెక్టును ప్రారంభించింది. శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారు. జరగాల్సిన పనులు మిగిలే ఉన్నాయి. నిధులతోనే ముడిపడిఉన్నాయి. నిధుల్లేకనే నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు. గ్రామాలు ఖాళీచేసే పరిస్థితి కనిపించడం లేదు. అన్నీ జరిగితే రిజర్వాయర్‌లోకి నీళ్లు వస్తాయి. అపుడే రైతులకు సాగునీరు, జనాభాకు తాగునీరు ఇవ్వడం సాధ్యమవుతుంది. అయితే అధికారంలోకి వచ్చి ఇంకా రెండు నెలలే కదా?అనే భావనతో పాలకపక్ష నేతలు దానిపై ఇంకా దృష్టిసారించలేదు.

ఉపాధి పనులు ప్రారంభించాలి

(మొదటిపేజీ తరువాయి)

పనులు ఆగిపోయిన మాట వాస్తవమేనని తెలిపారు. తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాలకు వలసలు పెరిగాయని, స్లమ్ ఏరియాలో ఉన్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి అమలులోకి తెచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఈపాటికే పట్టణాల్లో పేదలకు ఉపాధి హామీ చట్టం అమలు జరుగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అవసరమైతే వాటిని పరిశీలించి మన రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటున్నదని, దాని నివారణకు తమ ప్రభుత్వం అన్ని విధాల కషి చేస్తుందన్నారు. అక్రమ పద్ధతులను సరిచేసేందుకే తాత్కాలికంగా పనులు ఆపాల్సి వచ్చినట్లు మంత్రి తెలిపారు. సోమవారం నుంచి విస్తతంగా పనులు కల్పిస్తామన్నారు. ఈనెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఏడాది పాటు చేపట్టే పనులను నిర్ణయిస్తామని తెలిపారు.

నత్తే నయం

(మొదటిపేజీ తరువాయి)

కాలేదు.

312 రైతు భరోసా కేంద్ర భవనాలు మంజూరు

రూ.70 కోట్ల అంచనాలతో 312 రైతు భరోసా కేంద్ర భవనాలు మంజూరు చేశారు. 96 భవనాల నిర్మాణం పూర్తయ్యింది. 130 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 86 భవనాల నిర్మాణం ప్రారంభమే కాలేదు.

334 గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు మంజూరు

రూ.63 కోట్ల అంచనాలతో 334 గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు మంజూర్యయాయి. అందులో 67 భవనాల నిర్మాణం పూర్యయింది. 159 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 108 భవనాలు నిర్మాణాల నిర్మాణం ప్రారంభం కాలేదు. పాల రూ. 21 కోట్ల అంచనాలతో సేకరణ కేంద్ర భవనాలు (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్)142 మంజూరయ్యాయి. అందులో 40 భవనాల నిర్మాణాలు ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సి ఉంది.102 భవనాలను అమూల్ సంస్థ నిర్మించాల్సి ఉంది.రూ.21 కోట్ల అంచనాలతో 129 డిజిటల్ లైబ్రరీల కోసం భవనాలు నిర్మించాల్సి ఉంది. ఇవి కూడా నిర్మాణాలకు నోచుకోలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే పంచాయితీరాజ్ శాఖ నెలవారీగా ఇచ్చే నివేదికల నుంచి పాల సేకరణ కేంద్ర భవనాలు,డిజిటల్ లైబ్రరీల భవనాల నిర్మాణ అంశాన్ని తొలగించారు.

జనరల్ నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ వారి కోర్టులో
G.W.OP 15/2024
ఎలూరి కమలాదేవి ... పిటీషనరు
Vs
Nil ... రెస్పాండెంటు

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు పై తెలిపిన నంబరు కేసునందు తన మైనరు పిల్లలు అయిన **1) ఈదర మహాలక్ష్మి 2) ఈదర మన్నార్ క్రిష్ణచౌదరి** లకు 1/25 వంతున హక్కు కలిగిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని వారి వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ నిమిత్తం అమ్ముటకు గాను కోర్టు వారి పర్మిషను కోరుచూ దాఖలు చేసి యున్నది. ఇందు విషయమై ఆక్షేపణలున్న వారు పై తెలిపిన కోర్టువారి ఎదుట తేది. 30.08.2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు పడి మనవి చేసుకొనవలసినదిగా తెలియజేయుచున్నాము.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా ఒంగోలు SRO ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ వెంకటేశ్వరనగర్ Sy.No.169, డోర్ నెం.189లో 53 గదులు అందులో నిర్మించబడిన **RCC** బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్, 1వ ఫ్లోర్ లకు హద్దులు **తూర్పు** :20 అడుగుల రోడ్, **దక్షిణం:**గున్నపనేని పెంచలయ్య, **పడమర:** బాపట్ల కోటయ్య, **ఉత్తరం:** పిన్నిక రఘుక్రిష్ణమూర్తి గారి స్థలం.

కోర్టు వారి ఉత్తర్వులతో

ఒంగోలు **కుంచాల రాజశేఖర్**
తేది :**18.08.2024** పిటీషనరు తరపు న్యాయవాది

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
ఎఫ్.సి.ఓ.పి నెం:105/2023

పద్మనాభుని @ సోమిశెట్టి లక్ష్మీప్రియ ......పిటిషనర్
మరియు
సోమిశెట్టి వెంకట సత్య నవీన్ ... రెస్పాండెంట్

To
సోమిశెట్టి వెంకట సత్య నవీన్
తండ్రి సోమిశెట్టి శ్రీనివాసరావు,
వెంకటేశ్వర కాలనీ ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా

పై నెంబరు ఎఫ్.సి.ఓ.పి.లో శ్రీ కోర్టు ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను నోటీసు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు అందజేయమని తేది: 30-08-2024కి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10:30 ని.లకు పై తెలిపిన కోర్టునకు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియజేయుచున్నాను. లేనియెడల మీ పరోక్షంలో తీర్మానించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 30-8-2024.

ఇట్లు
ఏల్చూరి సురేంద్రబాబు
పిటిషనర్ తరపు న్యాయవాది,
గోల్డెన్ టవర్స్,ఒంగోలు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. NO: 17/2023
IN
O.S. NO: 369/2016

పెట్లూరి హనుమంతరావు ..... D.H.R
V/s
శ్రీ నారాయణ స్వామి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, మేదరమెట్ల, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్ ముసులూరి సత్యనారాయణ వగైరాలు ....J.D.Rs

NOTICE, U/or 21R 66 Of CPC

To
R3) ముసులూరి సురేష్ బాబు S/o లేటు అంజయ్య, తిమ్మన్నపాలెం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై డిక్రీహెూల్డర్ తనకు O.S 369/2016 లోని డిక్రీ క్రింద రావలసిన బాకీ వసూలు నిమిత్తం మీ తాలూకు ఆస్తిని వేలం వేయమని పై నంబర్ అమలు దరఖాస్తు చేయగా, మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు చేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట తేది 25-09-2024న ఉదయం 10.30 ని.లకు హాజరై మీ అభ్యంతరములు తెలుప గలరు. లేనిచో తదుపరి ఉత్తర్వులు మీ పరోక్షమందు తీర్మానంకాగలదు.

అద్దంకి ఇట్లు
17-08-2024 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
డి.హెచ్.ఆర్ తరఫున న్యాయవాది

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 473/2022

కరేటి వెంకట రమణారెడ్డి చనిపోతే వారసులు
1) కరేటి లింగమ్మ
2) బొజ్జా సుజాత
3) చేగిరెడ్డి భారతి ..వాదులు
యెదరి
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు..ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బెస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-08-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 20-08-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ : 20-08-2024

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.98/2016

ఉప్పుతాళ్ళ పద్మ ....వాది
Vs.
గుంజి శ్రీను మరియు ఇతరులు ... ప్రతివాదులు

ప్రకటన

టు: ప్రతివాదులు
1. గుంజి శివయ్య S/o శ్రీను (3వ ప్రతివాది)
2. గుంజి వెంకట్రావు S/o శ్రీను (4వ ప్రతివాది)
3. వల్లపు తిరుపతమ్మ W/o కోటేశ్వరరావు

(5వ ప్రతివాది) అందరి నివాసం : డోరు నెంబర్: 12-80-1, కురిచేటి రైస్ మిల్ స్ట్రీట్, అద్దంకి టౌన్ మరియు మండలము, బాపట్ల జిల్లా.

పై నంబరు దావా లో మీకు ఎన్నిసార్లు దావా సమనులు/ నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేది. 20-09-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియ జేయవలెను. లేని ఏడల పై పిటిషన్‌ను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్.,
వాది తరుపు న్యాయవాది

ప్రజాశక్తి 3
సోమవారం 19 ఆగస్టు 2024

వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మాజీ ఎంపీ హర్షకుమార్

పాకలలో బహిరంగ సభ

మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గ్రామాల నుంచి ఢిల్లీ వరకు భారీ ఉద్యమం చేపడతామని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు. శింగరాయకొండ మండలం పాకలలో శనివారం రాత్రి మాలల యుద్ధభేరి పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా శింగరాయకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుంచి భారీ ర్యాలీగా పాకల గ్రామానికి చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. పాకల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో మాజీ ఎంపీ హర్ష కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో జడ్జిల ధర్మాసనం తీర్పు ఇచ్చినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాదులో మాదిగ దండోరా కార్యక్రమానికి హాజరై ఒక ప్రధానిగా కాకుండా కుల సంఘం నాయకుడిగా మాట్లాడటం తగదన్నారు. ప్రధానితో చేతులు కలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఎన్నికల సమయంలో వర్గీకరణకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఉన్న అంశాలను పార్లమెంటులో పెట్టి చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పార్లమెంటులో చర్చ పెడితే బీజేపీ ఎంపీలు కూడా మోడీకి సహకరించరని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. పాకల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఆంధ్రప్రదేశ్లో అన్ని గ్రామాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు. ఉద్యమాల పేరుతో కొందరు మోసం చేసే అవకాశాలు కూడా ఉన్నాయని అవి ఏమీ పట్టించుకోకుండా పని చేసే వారికి సహకరించాలన్నారు. త్వరలో చలో ఢిల్లీతో పాటు చలో అమరావతికి వెళ్లి చంద్రబాబు నివాసాన్ని, పవన్ కళ్యాణ్ నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు కిషోర్, దాసరి శివాజీ, డాక్టర్ చప్పిడి వెంగళరావు, పాలేటి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, బిల్లా చెన్నయ్య, అంబటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఆటో నుంచి పడి మహిళ మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఆటో నుంచి పడి ఒక మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం త్రిపురాంతకం సమీపంలోని సాగర్ కాలువ కట్ట వద్ద చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. దొనకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన పత్తి కాశమ్మ (55) అనే మహిళ ఆటోలో వెనుక తాళ్లతో కట్టి ఉన్న డోర్పై కూర్చొని త్రిపురాంతకం సమీపంలోని త్రిపురాంతకేశ్వర ఆలయంలో జరుగుతున్న ఒక వివాహానికి వస్తోంది. కాగా సాగర్ కాలువ కట్ట దగ్గరకు వచ్చే సరికి ఆమె కూర్చున్న ఆటో డోరు తాళ్లు తెగి కింద పడటంతో కింద పడిపోయిది. దీంతో కాశమ్మ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ముగ్గురు పిల్లలు, భర్త ఉన్నారు. త్రిపురాంతకం ఎస్సై సాంబశివయ్య సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పిడుగుపాటుకి మహిళ మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మృతి చెందిన షాహినాబి

పిడుగు పడి ఒక మహిళ మృతి చెందిన సంఘటన త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామ పొలాల్లో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం దూపాడు గ్రామానికి చెందిన షేక్ షాహినాబి (55) తన కుమార్తెలతో కలిసి బత్తాయి కాయలు కోసేందుకు కూలీ పనికి వెళ్లింది. ఉరుములు మెరుపులతో వర్షం కురిసి ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. బతుకుదెరువుకు కూలీ పనికి వెళ్లి పిడుగు పాటుకు గురై మరణించడంతో ఆమె కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జిల్లాలో 21 మంది ఎస్ఐలు బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 21 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాలకు బదిలీ అయిన ఎస్సైలు తిరిగి ప్రకాశం జిల్లాకు కేటాయించి ఆయా పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు. బదిలీ అయిన ఎస్సైలు వెంటనే విధులలో చేరాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని 10 మంది ఎస్సైలను విఆర్(వేకెన్సీ రిజర్వ్)కు పంపుతూ జిల్లా ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

విఆర్కి 10 మంది ఎస్సైలు

జిల్లాలోని 10 మంది సబ్ ఇన్స్పెక్టర్లను విఆర్(వేకెన్సీ రిజర్వ్)కి పంపిస్తూ జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సింగరాయకొండ ఎస్సై టి.శ్రీరామ్, మద్దిపాడు ఎస్సై వి.మహేష్, ముండ్లమూరు ఎస్సై వి.ఆంజనేయులు, త్రిపురాంతకం ఎస్సై వి.సాంబశివయ్య, పెద్దారవీడు ఎస్సై వి.వెంకట సైదులు, కొత్తపట్నం ఎస్సై బి.సాంబశివ రావు, మార్కాపురం టౌన్ ఎస్సై ఎస్కె అబ్దుల్ రెహ్మాన్, కొండపి ఎస్సై ఎం.కృష్ణ బాబీ బాబు, దొనకొండ ఎస్సై ఎల్.సంపత్ కుమార్, కంభం ఎస్సై పి.రాజేష్ను విఆర్కు పంపుతున్నట్లు జిల్లా ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సై పేరు	పనిచేస్తున్న స్థానం	బదిలీ స్థానం
కె.విజయ్కుమార్	తాళ్ళూరు	దొనకొండ
సిహెచ్ శివబసవరాజు	మర్రిపూడి	త్రిపురాంతకం
ఎం.సైదా బాబు	పామూరు	మార్కాపురం టౌన్
పి.అంకమరావు	దోర్నాల	మార్కాపురం రూరల్
టి.రమేష్ బాబు	పిసిపల్లి	మర్రిపూడి
ఎం.మురళి	అటాచ్డ్ దర్శి	దర్శి
వై.నాగరాజు	డిటిసి, ప్రకాశం	ముండ్లమూరు
వి.నాగ మల్లేశ్వరరావు	దిశ పోలీస్ స్టేషన్	టంగుటూరు
వి.సుధాకర్	తర్లుపాడు	కొత్తపట్నం
వి.వేమన	విఆర్, ప్రకాశం	పొదిలి
బి.మహేంద్ర	అటాచ్డ్ పుల్లలచెరువు	సింగరాయకొండ
యు.పున్నారావు	టంగుటూరు	జరుగుమల్లి
బి.శివరామయ్య	విఆర్, ప్రకాశం	మద్దిపాడు
బి.నరసింహరావు	బేస్తవారపేట	కంభం
పి.అనీల్ కుమార్	విఆర్, ప్రకాశం	పెద్దారవీడు
పి.చౌడయ్య	అటాచ్డ్	యర్రగొండపాలెం
జి.గిరిబాబు	అటాచ్డ్ గుంటూరు	పొన్నలూరు
ఎస్.సుమన్	పల్నాడు జిల్లా	కొండపి
ఎస్వి రవీంద్రారెడ్డి	బాపట్ల జిల్లా	బేస్తవారపేట
పి.కోటేశ్వరరావు	బాపట్ల జిల్లా	రాచర్ల

ఆదివారం సెలవు ఇవ్వాలని యజమానికి చెబుతున్న యూనియన్ నాయకులు

యూనియన్ నిర్ణయాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

సంఘాలు తీసుకునే నిర్ణయాలను గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానులు తప్పక పాటించాలని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పలు యూనిట్లను పరిశీలించారు. కొన్ని యూనిట్లు పని చేస్తుండాన్ని గమనించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఆదివారం యూనిట్లకు సెలవుదినంగా పాటించాలని నిర్ణయించారనీ, దానికి విరుద్ధంగా పనిచేస్తే యూనియన్ తీసకునే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. యూనిట్లు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయనీ, ఉత్పత్తిని తగ్గిస్తే కొంతమేర డిమాండ్ పెరిగే అవకాశముందన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సెలవు దినంగా చీమకుర్తి మండలంలోని అన్ని యూనిట్లు పాటించాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర కుమార్, జిల్లా ప్రతినిధి కందిమళ్ళ గంగాధరరావు, గౌరవాధ్యక్షుడు ఎస్కె అహమ్మద్ బాషా, ప్రతినిధులు ఎస్కె అప్సాలేహా, ఎస్కె రఫీ, రామకృష్ణ(ఆర్కె), గొల్లపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలుట్ల గిరిజన గూడెంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల గిరిజన గూడెంలో గంజివారిపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జ్వరాలతో బాధ పడుతున్న వారి నుంచి రక్తపూతలు సేకరించారు. సెలైన్లు పెట్టారు. అవసరమైన మందులు అందజేశారు. అలాగే సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందజేశారు. చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్లు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న రోగులకు ఐరన్ మాత్రలు, ప్రొటీన్ పౌడర్లు, టానిక్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడుకోవాలని సూచించారు. అనంతరం దోమల నివారణకు ఎబెట్ మందును పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రమోహన్, జానారెడ్డి, శ్రీనివాసరావు, నలగాటి వెంకట్రామయ్య నాయుడుతో పాటు ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

కాశయ్యను పరామర్శించిన ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కాశయ్యను పరామర్శిస్తున్న ఎరిక్షన్ బాబు

పెద్దదోర్నాల పట్టణంలోని టీడీపీ సీనియర్ లీగల్ సెల్ నాయకులు వల్లభనేని కాశయ్య తండ్రి కాశయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్బాబు పరామర్శించారు. ఆరోగ్యంపై వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు మాబు, సుధాకర్రెడ్డి, శేషాద్రి, సుబ్బరత్నం, చంటి, జనసేన నాయకులు మురళి తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్లో నిలిచిన వాహనాలు

జాతీయ రహదారిపై ట్రాఫిక్కు అంతరాయం

రోడ్డుకు అడ్డంగా ఇరుక్కుపోయిన లారీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని కర్నూలు–గుంటూరు జాతీయ రహదారిపై పిల్లల ఘాట్ సమీపంలో ఆదివారం ఒక లారీ రోడ్డుకు అడ్డంగా ఇరుక్కుపోయింది. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడి జాతీయ రహదారికి ఇరువైపులా అరకిలో మీటరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల డ్రైవర్లు చాకచక్యంగా వ్యవహరించి రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాన్ని పక్కకు తీశారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్లో చిక్కుకున్న వాహనాలన్నీ వెళ్లిపోయాయి.

కామ్రేడ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పోరాట యోధుడు, నిబద్ధత కలిగిన సిపిఎం నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణ 4వ వర్ధంతి అమృతలూరు గ్రంధాలయం సెంటర్లో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కుమార్తె రేణుక, అల్లుడు వెంకట్రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బి ఆగస్టీన్ అధ్యక్షత వహించారు. సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ కొత్తపల్లి లక్ష్మీనారాయణ అమృతలూరు గ్రామంలో పుట్టి 1940లో కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై ఈ ప్రాంతంలో పేదల కోసం, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, దళితవాడలోని యువకులు చదువుకోవాలని దళితపేటలకు వెళ్లి ప్రోత్సహించేవారని కొనియాడారు. ఆ కాలంలో తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి కోసం, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఇక్కడి

కామ్రేడ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణకు నివాళులర్పిస్తున్న నేతలు

నుండి అక్కడకు వెళ్లి దళాలకు నాయకత్వం వహించి వీరోచితమైన పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ పోరాటం ముగిసిన అనంతరం అమృతలూరు ప్రాంతంలో పాలేరులకు జీతం పెంచాలని, పాలేర్లకు విశ్రాంతి కావాలని, సమయం తగ్గించాలని, పెద్ద ఎత్తున పోరాటం చేశారని అన్నారు. పేదల పక్షాన నిలబడినందుకు గ్రామంలో భూస్వాములు అనేకసార్లు హత్య ప్రయత్నాలు చేశారని అన్నారు. ఆ సమయంలో సిపిఎం అగ్ర నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సూచన మేరకు చెన్నై వెళ్లి అక్కడ సిపిఎం నిర్మాణంలో విశేషమైన కృషి చేశారని అన్నారు. ఆయన చనిపోయే వరకు సిపిఎంలో ఉండి పేదలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర వహించారని అన్నారు. కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ, పరుచూరి నాగేశ్వరావు, పరుచూరి రంగారావు, కొత్త వెంకటరత్నం, రాయుడు సాంబశివరావు, కోసరాజు సుబ్బారావు ఇలా అనేక మంది కమ్యునిస్టు నేతల స్ఫూర్తితో రానున్న కాలంలో ఈ ప్రాంతంలో కార్మికులు, పేదలు, రైతాంగం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మాజీ ఎంపిపి మైనేని రత్న ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు పేదలకు సంక్షేమ పథకాల అమలు కోసం పోరాడరని అన్నారు. ఇప్పుడు అధికార పార్టీలు పోటీ పడి అమలు జేస్తున్నాయని, కమ్యూనిస్టుల స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బొల్లు సూర్య నారాయణ, కొత్తపల్లి భాస్కరావు, కొత్తపల్లి మాధవరావు, గెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

చెక్కు వలందజేస్తున్న దాత వెంకటేశ్వర్లు

శింగరకొండ ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో దేవస్థానాన్ని రాతి ముఖ మండప నిర్మాణం జరుగుతున్న క్రమంలో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని దేవస్థానం బాధ్యులు తెలిపారు. నెల్లూరు పట్టణానికి చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు, దుర్గమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సంజీవరావు, నాగాంజమ్మ రూ.ఒక లక్ష విలువైన చెక్కును దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు హరి శంకరావధాని, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు

అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణకు అందరూ కృషి చేయాలని, హెచ్ఐవి, ఎయిడ్స్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అద్దంకి, కొరిశపాడు టిఐ అవుట్రీచ్ వర్కర్స్ కరుణ, కృష్ణవేణి పేర్కొన్నారు. 'మీకు తెలుసా' హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ఆదివారం అవగాహన కల్పించారు. మహిళలు, యువతకు ఐఇసి అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌ను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హెచ్ఐవి, ఎయిడ్స్ సంక్రమించే పద్ధతులను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కండోమ్ వినియోగించడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించాల్సి ఉందని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అవుట్ రిచ్ వర్కర్ శ్రావణి, పిఈ మల్లేశ్వరి, శారద, నయోమి, కృపాదానం పాల్గొన్నారు.

బస్టాండ్ పరిశీలిస్తున్న సిఐ రమణయ్య

బస్టాండ్‌లో సిఐ పరిశీలన

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక బస్టాండును సిఐ రమణయ్య ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నడిబొడ్డున ఉన్న బస్టాండుకు మరో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు స్టేషన్‌కు అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా బస్టాండ్లో ప్రవేశించిన అపరిచిత వ్యక్తులను గుర్తించే అవకాశం ఉంటుందని అన్నారు. బస్టాండు పరిసరాలతోపాటు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ప్రథమ బహుమతి పొందిన కొమ్మూరి శ్రీనివాస్ చిత్రం

ప్రజాశక్తి - చీరాల

ప్రపంచ ఫొటోగ్రఫీ 185వ దినోత్సవం సందర్భంగా చీరాల కెమెరా క్లబ్ అధ్వర్యంలో 2వ జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఫొటో గ్రఫీ పోటీలకు దేశ నలుమూలల నుండి ఫోటోగ్రాఫర్స్ హాజరయ్యారు. కలర్, నలుపు, తెలుపు, మదర్ అండ్ చైల్డ్ అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. కలర్ ఫోటో విభాగంలో డాక్టర్ గోపాల్ బెలోకర్ ప్రథమ, పి సంపతకుమార్ ద్వితీయ, ఎలుగురి శ్రీరామ్ తృతీయ బహుమతి గెలుపొందారు. నలుపు, తెలుపు విభాగంలో కొర్లపాటి సరస్వతిరావు ప్రథమ, కటుకూరి సూర్య ప్రకాశరావు ద్వితీయ, మీరేటి సోమరాజు తృతీయ బహుమతులను గెలిపొందారు. మదర్ అండ్ చైల్డ్ విభాగంలో కొమ్మూరి శ్రీనివాస్, కెఎం మురళీకృష్ణ, మొదగొని వెంకటేషం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. వీరితో పాటు 15మందికి కన్సులేషన్ బహుమతులు అందజేశారు. ఈ ఫోటోగ్రఫీ పోటీలకు విశాఖపట్నంకు చెందిన డాక్టర్ రషీప్ గొల్లపూడి, హైదరాబాద్‌కు చెందిన పి విజయభాస్కరరెడ్డి, ఆర్ విరేష్ బాబు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని చీరాల కెమెరా క్లబ్ కార్యదర్శి శంఖం సురేష్ తెలిపారు. కార్యక్రమంలో ఫోటోగ్రఫీ పోటీల కమిటీ సభ్యులు కె యుగంధర్, పివిఎస్ నాగరాజు పాల్గొన్నారు.

ద్వితీయ బహుమతి పొందిన కెఎం మురళీకృష్ణ చిత్రం

పేదలకు తోడుగా ఫ్రెండ్స్ సభ్యులు

ప్రజాశక్తి - బాపట్ల

పేదలకు అన్ని విధాలుగా తోడుగా నిలవడంతో పాటు పేదల కష్టాలు తీర్చడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుంటారని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజనులు, పురపాలక సంఘంకు చెందిన డంపింగ్ యార్డులో గిరిజనులు, మండలంలోని జమ్ములపాలెంలోని గిరిజనులకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ రెండేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రోడ్డు, కాలువలు కట్టలపై నివసిస్తున్న పేద గిరిజనులను ఎంపిక చేసి దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం ముందుకు వస్తామని తెలిపారు. అనంతరం చెల్లి అశోక్ కుమార్, బండి శ్రీనివాసరావు,

గిరిజనులకు దుస్తులు అందజేస్తున్న ఫ్రెండ్స్ సభ్యులు

విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, పులిపాటి అమ్మయ్య, కోటికుండల లక్ష్మణరావు, బొర్ర సురేష్, యాసం రాజా రమేష్, మోర్ల పాపాయ్, నరాలశెట్టి నాగరాజు, షేక్ సుభాని, తన్నీరు గోపి, భీమా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశమైన పాతికేళ్ల నాటి విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - రేపల్లె

పాతికేళ్ల తరువాత ఆ నాటి విద్యార్థులు ఒక్క చోట చేరారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆడారు, పాడారు. ఆ నాటి మధుర స్మృతులను, చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మండలంలో 1998-99 బ్యాచ్ చాట్రగడ్డ శ్రీ సనాతన వేదాంత నిష్ఠాశ్రమ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. అందరి చిరునామాలు సేకరించారు. డాన్సులు, ఆట పాటలతో సరదాగా గడిపారు. కష్ట సుఖాల్లో ఉన్న మిత్రులను ఆపద వేళ ఆదుకునేందుకు సహాయ నిధిని సమకూర్చేందుకు నిర్ణయించారు. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుంచి మిత్రులు వచ్చారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుని ఉబ్బి తబ్బిబయ్యారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నట్లు తెలిపారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. 25ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు సుమారు 77మంది కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుశల ప్రశ్నలు వేసుకొని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతోపాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

ఏపి మోడల్ స్కూల్లో సమస్యలు పరిష్కరించి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక అనంతరం నూతన సభ్యులతో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి ఛైర్మన్ డి రాంబాబు టిడిపి సీనియర్ నాయకులు గుమ్మడి ఏసురత్నంతో కలిసి ఎంఎల్ఎ కొండయ్యను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రజలు తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు చదువుకునే పాఠశాలకు మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు

ఎమ్మెల్యే కొండయ్యను సత్కరిస్తున్న గుమ్మడి ఏసురత్నం

తాగునీటి వసతి కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ మహమ్మద్ షాహీన్ బి, ఎస్ఎంసి సభ్యులు పి ఆనంద్, సురేష్ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతోనే సుస్థిరాభివద్ధి

జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ప్రజాశక్తి-మార్కాపురం

శాస్త్రీయ దక్పథం ద్వారానే సుస్థిరాభివద్ధి సాధ్యమని, సైన్సును, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.గేయానంద్ తెలిపారు. మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జెవివి 18 వార్షిక జిల్లా మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సభలకు జెవివి జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ పరిశోధనలను తెలియజేసే విజ్ఞాన ప్రసార సాధనా సంస్థలను మూసివేయడం, పరిశోధనలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోగా... పాఠ్య పుస్తకాల్లో కొన్ని సైన్స్‌కు సంబంధించిన అంశాలను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ ప్రజల చేతుల్లో ఉండాలన్నారు. ప్రస్తుతం పాలకులు తమకు అనుకూలంగా మలు చుకుంటున్నారన్నారు. భవిష్యత్ తరాలకు పెద్ద ముప్పు ఏర్పడనుందని హెచ్చరించారు. కేరళ తరహా విపత్తులు మరిని ప్రపంచాన్ని భయపెట్టనున్నాయన్నారు. మన ప్రభుత్వాలు పర్యావరణంపై సరైన చర్యలు తీసుకోని ఫలితంగా ఈ ముప్పు ఏర్పడనుందన్నారు. అతివృష్టి లేదా అనావృష్టితో ప్రజా జీవనం పూర్తిగా దెబ్బతినబోతోందని హెచ్చరించారు. 2100 నాటికి ప్రపంచంలో పేద దేశాలు, పేద ప్రజలు విపత్తులకు సమిధులు అవుతారని హెచ్చరించారు. ఓజోన్ పొర దెబ్బతింటోందని మొత్తుకుంటున్నా... దాని రక్షణ చర్యలు లేవన్నారు. సైన్స్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ప్రజలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ యువత మద్యం మత్తుకు బానిసలు అవుతున్నారని, తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజాన్ని మార్పు చేయడానికి జెవివి కార్యకర్తలు కషి చేయాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ పి స్వరూపారెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్‌లకు అధిక సమయాన్ని కేటాయించడంతో విద్యార్థుల్లో ఆలోచనాశక్తి తగ్గిపోవడంతో పాటు నైతిక విలువలు దిగజారి పోతున్నాయని వాపోయారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ వార్షిక నివేదికను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసులు, కార్యదర్శి దేవప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు యు.భాస్కర్, వి.మాలకొండారెడ్డి, షేక్ బషీరున్నీషా బేగం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఒద్దుల వీరారెడ్డి, గౌరవ సలహాదారులు కె.సుబ్రహ్మణ్యాచారి, జిల్లా కోశాధికారి బి. తిరుమలయ్య, నాయకులు జడ్ రమణయ్య, కాజా హుస్సేన్, ఏనుగుల రవికుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

ఆకట్టుకున్న జెవివి మ్యాజిక్ షోలు

జన విజ్ఞాన వేదిక వార్షిక మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. గాలిలో తేలియాడే ఋషి వేషధారణ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. గాజు పెంకులపై నడవడం, ఇనుప మేకులపై కూర్చోవడం, మండుతున్న కర్పూరాన్ని మింగటం, నీళ్లతో దీపాలను వెలిగించడం లాంటి ప్రదర్శనలను మెజిషియన్‌లు రామన్, జడ్.రమణయ్య, సుబ్రమణ్యాచారి, ఖాజాహుస్సేన్ అద్భుతంగా చేశారు. అనంతరం ఈ ప్రదర్శనల వెనుక దాగివున్న సైన్స్ సూత్రాలను విద్యార్థులకు వివరించారు.

మ్యాజిక్ షోలో మెజిషియన్ రామన్

గాలిలో తేలాడుతున్న ఋషి

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామి

వివాహ వేడుకల్లో మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని చౌటపాలెం గ్రామంలో అవధారి వెంకటేశ్వర్లు, రవణమ్మ కుమారుడు వంశీ కష్ణ ప్రసాద్ వివాహ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోలా బాలవీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జోన్-1 ఇన్‌ఛార్జి దామచర్ల సత్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కొండపిలోని శ్రీ సాయి సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించిన మైనం నాగభూషణం, అచ్చమ్మ కుమారుడు హరీష్ బాబు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కొండపి మండలం చినకండ్లగుంట గ్రామంలో నిర్వహించిన తుళ్ళూరి మాచర్ల కుమారుడు సూరిబాబు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, టి.కృష్ణారెడ్డి, వసంతరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఈదుమూడి గ్రామంలో మనం-మన ఊరు-మన ఈదుమూడి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య సిరి పేరుతో ఒంగోలు శ్రీరామ్ మల్టీస్పెషాలిటీ వైద్యశాల సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 127 మందికి బీపీ, షుగర్, ఇసిజి, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సేవాసంస్థ వ్యవస్థాపకుడు కావూరి వాసు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పేదలకు వైద్యం అందని నేపథ్యంలో ప్రతినెలా క్రమం తప్పకుండా శ్రీరామ్ వైద్యశాల సహకారంతో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవాసంస్థ సభ్యులు ప్రసాదు, ఆంజనేయులు, వైద్యశాల పిఆర్‌ఒలు నాగరాజు, శ్యామ్, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోరా..?

ప్రజా ప్రతినిధులకు సిపిఎం ప్రశ్న

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యలు పాలకులకు పట్టవా...? అని సిపిఎం నగర కమిటీ ప్రశ్నించింది. ఆ పార్టీ నగర కమిటీ సమావేశం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి జి.రమేష్ పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేటర్లను, మేయర్‌ను అధికార పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. కార్పొరేటర్లు, మేయర్ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని, ఆసమస్యను పరిష్కరించ కుండా, కౌన్సిల్ సమావేశం నిర్వహించ కుండా పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పాలకవర్గ పెద్దలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ ఫిరాయింపుల పనిలో బిజీగా ఉన్నారని పేర్కొన్నారు. నగరంలో పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు ఉన్నా పంపిణీలో లోపం వల్ల నాలుగు రోజులకు, ఐదు రోజులకు నీటిని సరఫరా చేసే పరిస్థితి ఉందన్నారు. నిరంతరం పైప్‌లైన్ల రిపేర్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోమలు విపరీతంగా ఉన్నాయని, వాటి నివారణకు ఫాగింగ్ నిర్వహించడం లేదన్నారు. నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి ప్రజలను, పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వివరించారు. కుక్కలను పట్టుకొని దూర ప్రాంతాలలో విడిచి పెట్టాలని సూచించారు. నగరంలో రోడ్లు రిపేరు, కాలువల నిర్మాణ పనులు, కొత్త తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు ఏమి జరగడం లేదన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు ఆగిపోయాయని తెలిపారు. వర్షం పడితే రోడ్లు బురదమయం అవుతున్నాయని, కాలువల్లో నీరు ముందుకు పోవడం లేదని తెలిపారు. ఈ సమస్యలను కౌన్సిల్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలన్నారు. నగరంలో ప్రధాన రోడ్లు, కాలువలు, జంక్షన్ల అభివృద్ధికి నిధులు సాధించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.400 కోట్లు నిధులు తెచ్చి పనులు చేపట్టాలని కోరారు. గుండ్లకమ్మ పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టకపోతే ప్రజలను కూడగట్టి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బివి. రావు, ఎస్‌డి. హుస్సేన్, టి.మహేష్, దారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కత్తా దురాగతంపై 'నరసం' నిరసన గళం

ఆవేదన వ్యక్తం చేసిన రచయిత్రులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్త్రీ శరీరం పురుషుడిని పుట్టించే దేవాలయమే కాని అనుభవించే ఆటవస్తువు కాదని నవ్యాంధ్ర రచయిత్రుల సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం, హత్య ఘటనపై ఒంగోలులోని నరసం కార్యాలయంలో ఆదివారం కవయిత్రుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి రాజకుమారి అధ్యక్షత వహించారు. తెలుగు జూనియర్ వైద్యురాలు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కవి సమ్మేళనంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా నరసం ప్రధాన కార్యదర్శి మారేపల్లి సూర్యకుమారి, ర్యూనీ దుర్గ, కోశాధికారి బీరం అరుణ, పరాంకుశం కృష్ణవేణి, ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి పాల్గొని జరిగిన హృదయవిదారక ఘటనపై తమ కవిత్వంతో స్పందించారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సమాజంపై, ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న రచయిత్రులు

పుష్కలంగా నీరున్నా... ఎండుతున్న పంటలు..

అద్దేపల్లిలోని బొర్ర కాలువ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రాజెక్టులు పూర్తిగా నిండిపోయి కృష్ణానది నీళ్ల సముద్రం పాలవుతున్నాయి. అయినప్పటికీ పంట పొలాలకు మాత్రం చుక్క నీరు అందడంలేదు. దీంతో పొలాలు ఎండిపోతున్నాయి. భట్టిప్రోలు, అద్దేపల్లి, రాచూరు గ్రామాల్లో పంట పొలాలకు నీళ్ల అందక ఎండుతున్నాయి. ఓ ప్రక్క వేసవిని మించి కాస్తున్న ఎండలతో పొలాలు తడిసిన మరుసటి రోజుకే ఎండిపోతున్నాయి. దీనికి తోడు కాలువల నుండి సరఫరా అయ్యే నీళ్ల కూడా పూర్తిస్థాయిలో విడుదల కావడంలేదు. దీంతో దిగువ ప్రాంతాలకు నీళ్ల చేరక పంటలు ఎండిపోయి ఉన్నాయి. అద్దేపల్లి, ఐలవరం గ్రామాల మధ్య ఉన్న బుర్ర కాలువ (పిల్ల కాలువ) వెల్లటూరు ఛానల్ నుండి ప్రారంభమై అద్దేపల్లి, మైలవరం బాడవ పొలాలకు చేరుతుంది. బుర్ర తూము ప్రాంతంలో ఇరువైపులా ఉన్న రైతులు ముందుగానే వరి నాట్లు పూర్తి చేసుకున్నారు. దీనివలన కట్టలు సరిగా లేక ఈ కాలువ నీరు పూర్తిగా విడుదలైన సమయంలో పొర్లిపోయి పక్క పొలాలను ముంచెత్తుతూ ఉంటాయి. దీంతో ఆ ప్రాంత రైతులు నీటి సరఫరా అయ్యే బుర్ర కాలువ తూమును సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు తెలియకుండానే రైతుల స్వచ్ఛందంగా మూసివేస్తూ ఉంటారు. దీని కారణంగా దిగువ ప్రాంతాలకు నీళ్ల పూర్తిగా చేరకపోవడంతో నీళ్ల పుష్కలంగా ఉన్నప్పటికీ నాట్లు వేసుకోవడానికి నీళ్ల అందక రైతులు అల్లాడుతున్నారు. ఈ కాలువ చివరిలో అద్దేపల్లి, డొంక సమీపంలో ఆల్లూరు కాలువ వరకు భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని పొలాలకు నీళ్ల లేవు. ఈపాటికే పోసిన నార్లు పెరిగిపోయాయి. నాట్లు వేయడానికి అవకాశం లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. దిగువ ప్రాంత రైతులు నీళ్ల అందటం లేదని అధికారులకు ఫోన్ చేస్తే మరుసటి రోజు బుర్ర కాలువతమూ తెరిచి నీళ్ల అందిస్తూ ఉంటారు. కానీ సాయంత్రానికి కాలువ ప్రక్కన రైతులు ఎవరికీ తెలియకుండానే తూము మూసి వేయడంతో దిగువకు వెళ్లిన నీళ్ల కూడా ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

కాలువ కట్టలు సరిగా లేకనే కష్టాలు

బుర్ర కాలువ కట్టలు బలంగా లేకపోవడం వలన విడుదలయ్యే నీళ్ల కట్టలు మునిగిపోయి పక్క పొలాలు ముంపుకు గురవుతూ ఉంటాయి. దీని కారణంగా కాలువ చివరి భూములకు సాగునీరు అందడం ప్రశ్నార్ధకంగా మారింది. రైతులు కాలువ కట్టలను ఆక్రమించుకున్నారు. దీంతో కట్టలు బలహీనపడ్డాయి. పంట పొలాల్లో కలుపు కోవటం వలన ఇలాంటి దుస్థితి ఏర్పడుతుందని దిగు ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. వేసవి కాలంలో సంబంధిత అధికారులు, నీటి సంఘాలు చొరవ చూపి కాలువ పూడిక తీత చేపట్టి కట్టలు బలపరిస్తే దిగుప్రాంత రైతులకు సాగు, తాగునీటి సమస్య తలెత్తదని రైతులు చెబుతున్నారు. ఆ మేరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని రైతులు కోరుచున్నారు.

ఐలవరంలో నీరు లేక ఎండిన పొలాలు

తప్పుల తడకగా భూ హక్కు పత్రాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

జగన్ ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూ హక్కు రక్షణ కార్యక్రమం నేటికీ గ్రామాల్లో పూర్తికాలేదు. పూర్తి అయి భూ హక్కు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీకి ప్రారంభించిన గ్రామాల్లో ఆ పుస్తకాల్లో అన్నీ తప్పులతడకగానే ఉన్నాయని రైతులు చెబుతున్నారు.

పాసుబుక్కుల కోసం ముందుకు రాని రైతులు

మండలంలోని నాగండ్ల గ్రామంలో సర్వే పూర్తిచేశారు. రైతుల పుస్తకాలు కొన్ని ముద్రించి సచివాలయానికి చేర్చారు. హక్కుదారులకు పంపిణీ కోసం రెవెన్యూ శాఖ ఆధీనంలో వచ్చాయి. అయితే వాటిని చూసిన రైతులు తప్పులు తడకగా ఉన్నాయని తీసుకోవటానికి ముందుకు రావడం లేదు. దాదాపు నెల రోజుల క్రితమే పుస్తకాలు వచ్చిన వాటిలో కొద్దిమంది రైతులు మాత్రమే తీసుకొని వెళ్లారు. మిగిలిన పుస్తకాలన్నీ అక్కడ ఒక బల్లపై అట్టపెట్టెలో పడవేసి ఉన్నాయి. ఎవరైనా రైతు వెళ్లి పుస్తకం కోసం అడిగితే సచివాలయ సిబ్బంది వాటిలో నీ పుస్తకం ఎదో వెతుక్కోమని సమాధానం చెబుతారు. పుస్తకాలు కొన్ని మాత్రమే వచ్చాయి. పూర్తిగా ఇంకా రాలేదు. వెతుక్కున్న రైతు ఆ పుస్తకంలో తప్పులు చూసి పుస్తకాలు తీసుకోకుండానే వెళ్లిపోతున్నారు. హాకుదారు పుస్తకాలు వచ్చిన మొదట్లో సంబంధించిన రైతుల వేలిముద్రలు వేసి పుస్తకాలు తీసుకోవాలని అధికారులు చెప్పారు. తప్పుల తడకగా ఉన్న ఈ పుస్తకాలు అధికారకంగా వేలిముద్ర వేసి తీసుకుంటే తరువాత ఎలాంటి సమస్య వస్తుందోనని రైతాంగం అందుకు అంగీకరించలేదు. తదుపరి అధికారులు ఈ వేలి ముద్ర వేయకుండానే సంతకాలు చేసి పుస్తకాలు తీసుకోవచ్చని చెప్పారు. అయినా పుస్తకాలు తీసుకోవటానికి రైతులు ముందుకు రావడం లేదు. పుస్తకాలు కూడా రైతులు అందరికీ పూర్తిస్థాయిలో ముద్రించి రాలేదు. ఇంకా కొన్ని రావలసి ఉన్నది. ఇప్పటికి వచ్చిన పుస్తకాలే రైతులు తీసుకోకుండా ఉండటంతో సబందిత అధికారులు ఏమి చేయాలో పాలుపోక మిన్నకుండా ఉన్నారు.

రైతు పొలాల మధ్య పాతని హద్దురాళ్ళు

సర్వే చేసి దాదాపు మూడు నెలలు గడిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పట్టాదారు పాసు పుస్తకం ప్రకారం డివిజన్లో గాని, సర్వేల్లో గాని రైతుకి మధ్య గుర్తింపు హద్దురాళ్ళు పాత లేదు. పత్రాల్లో ఆన్లైన్లో మాత్రమే గుర్తించారు. పట్టాదారు రైతులు నమోదు కోసం భూ హక్కు పత్రాలు తీసుకొని కార్యాలయాల చుట్టూ తిరిగారు.

పొలిమేరలు డొంకలకే పరిమితమైన హద్దురాళ్ళు

ఇటీవల నెల రోజుల క్రితం పొలాల మధ్య రాకపోకల డొంకలు, పొలిమేర దొంకలు కొలచి వాటి హద్దు గుర్తింపు రాళ్ల పాతించారు. అయితే అవి ఇప్పటికే కొన్ని చోట్ల పడిపోయి ఉన్నాయి. అవి శాశ్వితంగా కాకుండా తాత్కాలికంగా పాతడం వల్ల అలా పడిపోయాయని రైతులు అంటున్నారు.

నిరుపయోగంగా హద్దురాళ్లు

గత ప్రభుత్వంలో హద్దు రాళ్లకు అప్పటి సిఎం జగన్ ఫోటో ముద్రించారు. ప్రస్తుతం ప్రభుత్వం మారింది. రైతుల భూములకు జగన్ ఫోటో పెట్టడం, పాసుపుస్తకాలపై జగన్ ఫోటో ఉండటానికి వీల్లేదని, రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో పాసుపుస్తకాలు ఇవ్వాలని నూతన కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో పట్టాదారు పాసుపుస్తకాలతోపాటు హద్దు రాళ్ల కూడా నిరుపయోగం అయ్యాయి.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోనైనా మేలు కలుగుతుందా!

నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసింది. జగన్ బొమ్మతో పట్టాదారు పాసు పుస్తకాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ రుణాలకు, పొలాలు అమ్ముకోవటానికి, కొనుక్కోవటానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియలకు ఆటంకం లేకుండా భూముల సర్వే తప్పులను సరిచేసి కొత్తగా పుస్తకాలు రైతులకు అందిస్తేనే రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

ఇంకొల్లులో కోతుల బెడద

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండల కేంద్రమైన ఇంకొల్లులో రోజు రోజుకు కోతుల బెడద ఎక్కువ అవుతుంది. 7 లేక 8కోతులు ప్రతిరోజూ గ్రామంలో సంచరిస్తూ ఇళ్లలో చొరబడి వివిధ వస్తువులు చిందరవందర చేస్తున్నాయి. కంది పప్పు, నూనె, పళ్ళు, బియ్యం, వంటి వంట పదార్ధాలు బయటకు తీసుకువచ్చి పాడుస్తున్నాయి. అరటి, కూరగాయలు, చెట్ల పండ్లు పాడు చేస్తున్నాయి. వీధుల్లో సంచరిస్తూ పిల్లలు, మహిళలను బెదిరిస్తున్నాయి. కొంత మందిని గాయపరిచిన సంఘటనలు ఉన్నాయి. ఇళ్లలో ఎప్పుడు ఎటు నుంచి వచ్చి ఇబ్బందిపెడతాయోనని మహిళలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు వీధుల్లో తిరగాలన్న కోతులు ఎటునుంచి వచ్చి దాడి చేస్తాయోనన్న భయంతో ఉంటున్నారు. ఉదయం నుండి సాయంత్రం 10 గంటల వరకు తలుపులు మూసుకొని మహిళలు ఇంటి పనులు, వంట పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇంకొల్లు తోపాటు వివిధ గ్రామాల్లో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. కుక్కలు, కోతులు ద్విచక్ర వాహనదారులతోపాటు పాదచార్లకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. స్థానిక అధికారులు వెంటనే స్పందించి చొరవ తీసుకొని కోతులు, కుక్కల బెడద తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్, గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి, గరిమిడి జగన్మోహనరావు ఆధ్వర్యంలో మండలంలోని ముప్పవరంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 145 మంది హాజరయ్యారు. వైద్యులు పరీక్షించి వీరిలో 90 మందికి కంటి శుక్లంల ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించటం ఆనందం అన్నారు. ఇందుకు శంకర్ కంటి ఆసుపత్రి సహకారం ఉండటం మంచి పరిణామం అన్నారు. పేదలకు ఇది ఒక వరమని అన్నారు. దీని ద్వారా ఈపాటికి వేలాది మంది కంటి శుక్లంల ఆపరేషన్లు చేయించుకొన్నారని చెప్పారు. రోటరీ సభ్యులు గరిమిడి జగన్మోహనరావు మాట్లాడుతూ వైద్య శిబిరాలు భవిష్యత్తులో నిర్వహిస్తుందని తెలిపారు. ఆపరేషన్ చేయటానికి ఎంపిక చేసిన వారంతా సకాలంలో హాజరై ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు. శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బిపిన్, డాక్టర్ ఉష, డాక్టర్

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ వినోద్ బాబు

మారియ వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ కాలేషవలి, సెక్రటరీ బత్తుల వీరనారాయణ, కోశాధికారి జాగర్లమూడి సుబ్బారావు (జెకేసి), రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కరణం హనుమంతరావు, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, వడ్డవల్లి వీరనారాయణ, బాచిన వెంకట రామారావు, పోతిన ప్రసాద్, ముప్పవరం హై స్కూలు హెచ్ఎం పుచ్చకాయల ప్రసాద్, పిఈటి రాయిని శేషగిరిరావు, శంకర్ కంటి ఆసుపత్రి క్యాంపు ఇన్చార్జి రాంబాబు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలి : మంత్రి

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని డిపిఒ, వైద్య అధికారులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. గ్రామాల్లో దోమలు విచ్చలవిడిగా వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ, చికన్ గన్యా, టైఫాయిడ్ జ్వరాల బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు విషజ్వరాల బారిన పడి పేదలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లలేక స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారని, పలువురు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి జేబులు గుల్ల చేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఫాగింగ్ ప్రతి రోజు విధిగా చేపట్టాలన్నారు. విష జ్వరాలకు సంభందించిన మందులు సరిపడా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను విషజ్వరాల బారిన పడకుండా వైద్య శాఖ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అవసరమైన గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసి ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విష జ్వరాల గణన, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నేతాజీకి నివాళి అర్పిస్తున్న ఫోరం కార్యదర్శి సాయిబాబు

నేతాజీకి ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

1943లోనే సింగపూర్లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగం స్ఫూర్తివంతమని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. సుభాష్చంద్రబోస్ 80వ వర్ధంతి సందర్భంగా మండల కార్యాలయం వద్ద బోస్ విగ్రహానికి ఆదివారం నివాళులర్పించారు. భారత సైన్యాన్ని కూడా నిర్మాణం చేశారని అన్నారు. దేశ విదేశాల మద్దతు కూడగట్టి భరత దేశ విముక్తి పోరాటం చేశారని అన్నారు. 11 సార్లు జైలు శిక్ష అనుభవించారని అన్నారు. జైహింద్ నినాదాన్ని జాతికి అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు సిహెచ్ శ్రీధర్, చీరాల వెంకటేశ్వరరెడ్డి, కాగిత కోటేశ్వరరావు, నర్రా సాంబు, సురేష్, హర్ష పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

వరలక్ష్మి వ్రతంలో భక్తులు

మండలంలోని శంకవరప్పాడు (రెడ్డి పాలెం)లో వెలసిన అడిగొప్పల శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం వద్ద టిటిడి కోఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వరలక్షీ వ్రతం ఆదివారం నిర్వహించారు. అమ్మావారి దేవస్థానం బాద్యులు జిలుగు రోశిరెడ్డి, జిలుగు నాగ శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు అమ్మవారి ఉపాసకురాలు వెంకటలక్ష్మి భక్తులకు అవసరమైన పూజ ద్రవ్యాలు అందజేశారు. అనంతరం అందరికీ అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిటిడి ధర్మ చార్యులు మాదాల దానయ్య, టిటిడి కో ఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, అర్చకులు రావినూతల రామకృష్ణ, పుట్టా విరాంజనేయులు, పెద్దిశెట్టి వెంకటాద్రి, టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ..
ముందస్తు సమాచారమే కీలకం
బాపట్ల ఎస్‌పి తూషార్ దూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సమర్ధవంతంగా విధులు నిర్వహిం చేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి పోలీసు సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించడం కీలకమని ఎస్‌పి తుషార్ దూడి తెలిపారు. స్పెషల్‌బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బి విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది విధులు, వ్యవహరించాల్సిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎస్‌బి విభాగం అత్యంత కీలకం మన్నారు. పోలీస్ శాఖకు కళ్లు, చెవులు లాంటిదని తెలిపారు. ముందస్తుగా వేగవంతంగా సమాచారం అందించడం ద్వారా అనేక నేరాలను అదుపు చేయవచ్చునని తెలిపారు. నిత్యం ప్రజలతో మమేకమై సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకునే అవకాశం వుంటే త్వరితగతిన ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగంపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. పేకాట, కోడిపందేలు గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన, నిగూఢ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్‌బి ఇన్‌ఛార్జి సిఐ బాలమురళీకష్ణ , ఎస్‌బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్ట చట్టాలతో ..
అత్యాచారాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహిళలు చిన్నారులపై నిత్యం జరుగుతున్న అకత్యాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు చేసి పటిష్టంగా అమలు చేస్తేనే అడ్డుకోగలమని ఐద్వా జిల్లా కార్యదర్శ కంకణాల రమాదేవి తెలిపారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఒంగోలు రిమ్స్ వద్ద జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఉద్యమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించుటలో పాలకులు విఫలమయ్యారన్నారు. గుడిలో బడిలో, ఏ ప్రదేశంలోనూ రక్షణ లేని స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వాలు హడావుడి చేయటం తప్ప వాటి నివారణకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో పునరావృత మవుతున్నాయన్నారు. నిర్భయ ఘటన జరిగిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వేసిన వర్మ కమిషన్ ఇలాంటి అకత్యాలు పెరగటానికి కారణాలను తెలిపిందన్నారు. ఆ నివేదికను పరిశీలించి మద్యం, మత్తు పదార్ధాలు నిషేధించడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ లో వస్తున్న పోర్న్ వీడియోలను నిషేధించాలన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా చట్టాలు ఉండాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెంగాల్ ప్రభుత్వం దోషులకు అండగా నిలబడటం సిగ్గుచేటన్నారు. ఈ దుర్ఘటన జరిగిన కాలేజీ ప్రిన్సిపల్‌ను అరెస్టు చేయాల్సింది పోయి మరొక కాలేజీకి బదిలీ చేయడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి గంగవరపు ఆదిలక్ష్మి నగరనాయకురాలు కె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కంకణాల రమాదేవి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మద్దతు

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ ఒంగోలు జిజిహెచ్ వద్ద జూనియర్ డాక్టర్లు చేసిన దీక్షలకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు రేయింబవళ్ళు అనేక ప్రయాసలకు ఓర్చి వారి విధులు నిర్వహిసు న్నారన్నారు. అలాంటి వైద్యులకే విధి నిర్వహణలో రక్షణ లేకపోవడం ఆందోళనకరమన్నారు. ఆర్‌జిఆర్ ఆసుపత్రి లో సిసి కెమెరాలు, సెక్యూరిటీ వంటి కనీస భద్రతా చర్యలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. సాక్ష్యాధారాలను లేకుండా చేసేందుకు దుండగులు ఈ ఆసుపత్రిపై పథకం ప్రకారం దాడి చేసి భీభత్సం సష్టించినట్లు తెలిపారు. ఈ దుర్ఘటన పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, కష్ణ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

- బిందు సేద్యం లక్ష్యాల సాధనకు చర్యలు
- ప్రతి వారమూ రైతులకు శిక్షణ
- ఎపిఎంఐపి పీడీ రమణ

ముఖాముఖి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రైతులు అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, వ్యవసాయ భూములకు సాగునీటి వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్ట్(ఎపిఎంఐపి) పథక సంచాలకులు పివి. రమణ తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా బిందు సేద్యం అమలుకు కృషి చేస్తున్నామన్నారు. పలు నియోజకవర్గాలలో తక్కువ నమోదవుతున్న సాగును పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల పరికరాలు 20 కంపెనీలకు చెందిన పరికరాలు సబ్సీడిపై రైతులకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను 100 శాతం సాధిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, రాయితీల వివరాలను పథక సంచాలకులు ప్రజాశక్తికి వివరించారు. ఆ వివరాలన్ని ఆయన మాటలల్లోనే..

ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకాన్ని జిల్లాలో 2002 నుంచి అమలు చేస్తున్నారు. ఎపిఎంఐపి జిల్లా ఛైర్మన్, కలెక్టం ఎ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలో సాగునీటి వనరుల పెంపుదలకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నాం. 2002 నుంచి 2022-23 ఆర్ధిక సంవత్సరం వరకు 88,349 హెక్టార్లు సాగులోకి వచ్చాయి. 1,19,858 హెక్టార్ల అనువైన వ్యవసాయ భూములు అందుబాటులో ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 10,000 హెక్టార్లు బిందు సేద్యం లక్ష్యం కాగా 9543.31 హెక్టార్లు సాగైంది. దీంతో 95.43 సాగు శాతం నమోదైంది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఇచ్చిన లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తాం.

పథకంలో 20 కంపెనీల భాగస్వామ్యం

ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం అమలులో 20 కంపెనీలు భాగస్వాములయ్యారు. ప్లెయిన్ లాటరల్స్, ఎమిట్టింగ్ పైప్, హెచ్‌పిడిఇ పైప్, డిప్పర్స్, పివిసి పైప్స్, పిపిసి బాల్ వాల్వ్ వంటివి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బిఐఎస్) ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు సామగ్రి సరఫరా చేయాల్సి ఉంది. ఆయా కంపెనీలు సరఫరా చేసిన పరికరాలపై జిల్లాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుంటాం. కొన్ని కంపెనీలు క్యూఆర్ కోడ్ కూడా నమోదుచేయటంతో అక్రమాలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రాథమిక, తుది దశలలో రైతులు ఏర్పాటు చేసే పరికరాలపై మూడు చోట్ల ఫొటోలు తీసి ఫార్మర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. ఆయా కంపెనీలు రైతులకు 3 సంవత్సరాల వరకు సర్వీస్‌ను ఉచితంగా అందిస్తారు.

ప్రతి వారం శిక్షణా కార్యక్రమాలు

ప్రతి బుధ, గురువారాలలో రైతులకు శిక్షణా కార్యక్రమాలం నిర్వహిస్తున్నారు. ప్రతి వారం 14 చోట్ల జరిగే కార్యక్రమాలలో రైతులు, ఎపిఎంఐపి ఎంఐ ఇంజినీర్, మార్కాపురంలోని ఎంఐడిసి, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారు. డ్రిప్, స్ప్రింక్లర్ల మెయింటెన్స్, వాటి ఉపయోగాలు, ఎరువులు వినియోగించే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బిందు సేద్యంలో రైతులకు ఏమైనా సమస్యలు వస్తే వాటిని 2 పద్ధతులలో పరిష్కరిస్తున్నాం. హెచ్‌ఆర్ రిక్వెస్ట్ ట్రాకింగ్ సిస్టమ్, కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-4252960 రైతులు సమస్యలను తెలియజేయవచ్చు. రిక్వెస్ట్ ట్రాకింగ్ సిస్టమ్‌లో నమోదైన ఫిర్యాదులు ప్రతి నెల 1 నుంచి 13 లోపు పథక సంచాలకులకు పంపుతున్నారు. తులకు నచ్చకపోతే కాల్ సెంటర్‌కి ఫోన్ చేయవచ్చు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చుతాం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-శింగరాయకొండ : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యతంతో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో ప్రజాశక్తి దిన పత్రికలో శనివారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను తగిన ఎత్తులోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పొలం యజమాని మట్టి తోలడంతో ట్రాన్స్‌ఫార్మర్ దిమె మట్టిలో కూరుకు పోయినట్లు తెలిపారు. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రక్కకు మార్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సచివాలయాన్ని వినియోగంలోకి తెస్తాం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పిచ్చోడు చేతిలో సచివాలయం అనే కథనంతో ప్రజాశక్తి దిన పత్రికలో శనివారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి పంచాయతీ రాజ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి స్పందించారు. శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ సచివాలయం సచియాలన్ని తర్వలో వినయోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపటినట్లు అధికారులు తెలిపారు.

మొక్కలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - పర్చూరు

మొక్కలు నాడటం వలన మానవాళికి ఎంతో ఉపయోగమని స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ రావువారి వెంకట శివ ప్రసాద్ అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను రక్షిస్తే అవి మనకు రక్షణ ఇస్తాయని అన్నారు.

మొక్కలు నాటుతున్న శివప్రసాద్

ఆలయ ప్రాంగణంలో మొక్కలు పెంచడం వలన ప్రాంగణంలోకి అడుగుడినప్పుడు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని అన్నారు. తద్వారా మనసు ఆనందంగా ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆయనతోపాటు సభ్యులు వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో న్యాయవాది ఒగ్గిశెట్టి గోవిందరాజులు, ఆర్ రామారావు, బి సీతారామయ్య, కె సురేష్, బి లక్ష్మీ చందు, బి ప్రసాద్, బి రవి, లంక లక్ష్మణ్, ఎ శివ, బి శ్రీను, రవి, మూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేస్తున్న ఎస్ఐ నాగమల్లేశ్వరరావు

మానవత్వం చాటుకున్న ఎస్ఐ

ప్రజాశక్తి - ముండ్లమూరు

ఎస్ఐ వి నాగ మల్లేశ్వరరావు మానవత్వం చాటుకున్నారు. మండలంలోని వేముల గ్రామానికి చెందిన షేక్ మౌలాబీ ఆటో తిరగబడి మృతి చెందింది. ఆమె భర్త కాలేషా పదేళ్ల క్రితం మృతి చెందాడు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. తల్లి, దండ్రులు ఇద్దరూ చనిపోవటంతో ఆపిల్లలు ఆనాధలు అయ్యారు. ఎస్ఐ నాగ మల్లేశ్వరరావు మనవత్వంతో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఎస్ఐని గ్రామ ప్రజలు అభినందించారు.

బ్రాహ్మణ కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు

బ్రాహ్మణ ఆరామ క్షేత్రం ఆధునీకరణ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని పాత శివాలయం వద్ద అద్దంకి సీమ బ్రాహ్మణ ఆరామ క్షేత్రం మొదటి అంతస్తులో కార్యాలయం గది ఆదివారం ప్రారంభించారు. పట్టణానికి చెందిన ధర్మవరపు చారిటీస్ రూ.3లక్షలతో గది నిర్మించారు. బ్రాహ్మణ బంధువులు ఈ అపర కర్మల భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరామ క్షేత్రం ఆధునికీకరణ, మొదటి అంతస్థు నిర్మాణానికి రూ.19లక్షల విరాళాలుగా సేకరించి నిర్మాణం పూర్తి చేసినట్లు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జమ్మలమడక హనుమంతరావు, కార్యదర్శి ఈదర శివప్రసాద్, కోశాధికారి పల్లి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు, విశ్రాంత హెచ్ఎం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ధర్మవరపు శ్రావణ్ కుమార్, సంఘ గౌరవ అధ్యక్షులు లక్కరాజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వామరాజు వెంకటేశ్వరరావు, డి వెంకటరత్నం, కెఎన్‌జి శ్రీనివాస్, ధర్మవరపు చారిటీస్ ప్రతినిధి వెంకట అప్పారావు, శ్రీనివాసరావు, సప్తాచలశర్మ, ఆదిపూడి మోహనరావు, దుర్భాకుల సుబ్రహ్మణ్యం, మంచి కలపాటి రాధాకృష్ణమూర్తి, గాలి భావన్నారాయణ, సీతారామయ్య, వెంపరాల సత్యం పాల్గొన్నారు.

భట్టిప్రోలు పంచాయతీకి నోటీసులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గతంలో స్వచ్ఛభారత్ కింద ఎస్సీ కార్పొరేషన్ నుండి కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లకు సంబంధించి రుణాన్ని చెల్లించాలని భట్టిప్రోలు పంచాయతీకి నోటీసులు జారీ అయిన అంశం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ పాలనలో స్వచ్ఛ భారత్ కింద ఎస్సీ కార్పొరేషన్ నుండి గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులకు ట్రాక్టర్లను రాయితీపై అందించారు. 2018 మార్చి 16న ఎస్సీ కార్పొరేషన్ నుండి గ్రామానికి చెందిన పప్పుల రాజేష్‌కు మహీంద్రా ట్రాక్టరు రూ.4.25లక్షలకు, గుమ్మడి బాబురావుకు జాన్డిర్ ట్రాక్టర్లు రూ.4.16లక్షల రుణంతో ఎస్సీ కార్పొరేషన్ అందించింది. దీనికి కాను లబ్ధిదారులు ప్రతినెల సుమారు రూ.7వేలు చెల్లించాల్సి ఉంది. ఆ చెల్లింపులు ఇప్పటి వరకు జరగకపోవడంతో బకాయిని తక్షణమే జమ చేయాలని ఈఏడాది జనవరి నెలలో ఎస్‌సి కార్పొరేషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. అయితే ఈ లబ్ధిదారులు పంచాయతీ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నట్లు అప్పట్లో చూపించడంతో పంచాయతీ హామీతో ఎస్‌సి కార్పొరేషన్ ట్రాక్టర్లను మంజూరు చేసినట్లు తెలిసింది. కానీ ఈ లబ్ధిదారులు ఇరువురు పంచాయతీలో ఏనాడూ పారిశుధ్య కార్మికులుగా పనిచేసిన దాఖలాలు లేవు. అయితే పారిశుధ్య కార్మికులు కానప్పుడు వీరికి అప్పట్లో ఏ విధంగా ఎస్‌సి కార్పొరేషన్ రుణాన్ని మంజూరు చేసిందో అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది.

భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయం

ట్రాక్టర్లు లేకుండానే చెల్లింపులా?

పంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన ఆ రెండు ట్రాక్టర్లు ఏమై ఉంటాయని గ్రామస్తులు చర్చిస్తున్నారు. రుణాలు చెల్లించాలని ఎస్‌సి కార్పొరేషన్ నుండి జనవరి నెలలో నోటీసులు జారీ అయితే ఇప్పటి వరకు పంచాయతీ అధికారులు గానీ, పాలకవర్గం గానీ ఎందుకు స్పందించలేదనే అనుమానాలు గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ట్రాక్టర్లు ఎక్కడ ఉన్నట్లు? వీటికి సంబంధించిన సొమ్ము ఎవరు చెల్లించాలనే దానిపై పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నోటీసులకు సంబంధించి అప్పట్లో కేటాయించిన ట్రాక్టర్ల వ్యవహారం ఇప్పటి వరకు తనకు తెలియదని తెలిపారు. దీనిపై విచారించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామ పొలాల్లో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన చల్లా వెంకటరెడ్డి (36) ఆదివారం ఉదయం గ్రామ సమీపంలో పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్న సమ యంలో మంచి నీరు త్రాగేందుకు సమీపంలోని ఇల్లూరి చిన్న ఏగిరెడ్డికి చెందిన పొలంలో 20 అడుగుల లోతులో ఉన్న నేల బావి వద్దకు వెళ్లి మంచి నీరు తాగే సమయం లో ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. పొలం వెళ్లిన వెంకటరెడ్డి తిరిగి ఇంటికి రాక పోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలం వెళ్లి వెతికారు. నేల బావి వద్ద చెప్పులను గుర్తించి బావిలో పడి ఉంటాడని అనుమానించి ఇంజన్ ద్వారా నీటిని తోడారు. వెంటనే వెంకటరెడ్డి మృతదేహం లభ్య మైంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి బావి నుండి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడు వెంకటరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. వెంకటరెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

యన్నం సురేష్ పొలంలో రోడ్డు తొలగింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ చొరవతో పెసర్లంకలో దళిత కుటుంబానికి చెందిన యన్నం సురేష్ పొలంలో రైతులు నిర్మించిన రహదారిని రేపల్లె ఆర్డీఓ హేలా సారోన్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఆదివారం తొలగించారు. మండలంలోని పెసర్లంక గ్రామంలో జూన్ నెల 18న జరిగిన ఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ స్వయంగా పెసర్లంక గ్రామంలో ఘటనా స్థలానికి వచ్చి పంట పొలంలో గుండా రైతులు అక్రమంగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు. దళిత కుటుంబంపై దాడి చేసి, దుర్భాషలాడి, దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేసి, అక్రమంగా భూమిని ఆక్రమించుకుని పొలం మధ్య గుండా వేసిన రోడ్డును పరిశీలించారు. రెవెన్యూ, పోలీసు అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. అక్రమంగా వేసిన రోడ్డును వెంటనే తొలగించాలని ఆదేశించారు. నిందితులపై కేసు నమోదు చేయాలని ఘటనా స్థలంలోనే అధికారులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇచ్చారు. దీనిపై రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం స్పందించకపోవడంతో ఈనెల 16న రేపల్లె ఆర్డిఓ, డిఎస్పిలకు ఎస్‌సి కమిషన్ నుండి సమన్లు జారీ అయ్యాయి. దీంతో రెవెన్యూ యంత్రాంగంలో హడావుడి మొదలైంది. ఆర్డిఓ పెసర్లంక గ్రామాన్ని శనివారం సందర్శించారు. యన్నం సురేష్ పొలంలో అక్రమంగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు. ఆర్డిఓ ఆదేశాలు, ఇంచార్జి తహశీల్దారు వెంకటేశ్వరరావు సూచనల మేరకు విఆర్ఒలు జక్రయ్య, అంబటి ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది రోడ్డును తొలగించారు. ఇదిలా ఉండగా నిందితులపై కేసు నమోదు చేయలని రేపల్లె డిఎస్పికి సమన్లు జారీ అయినట్లు తెలిసింది.

రైతుల నిర్మించిన రహదారిని జెసిబితో తొలగిస్తున్న దృశ్యం

పిహెచ్‌సిలో పెచ్చులూడుతున్న స్లాబ్

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్టాఫ్ నర్స్ గదిలో ప్రమాదం పొంచి ఉంది. స్లాబ్ మొత్తం పెచ్చులు ఊడి పడుతుంది. దీంతో ఇనుప చువ్వలు వేలాడుతున్నాయి. ఆ గదిలోనే నర్సు పేషెంట్లకు ఇంజక్షన్స్ చేస్తుంటారు. గదిలో స్లాబ్ చ్చులూడి పడి సిబ్బందికి గాయాలైన సంఘటనలు జరిగాయి. ఈ ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. 80ఏళ్ల క్రితం ఏడు పడకల ఆసుపత్రిగా అప్పట్లో నిర్మించారు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రంలో ప్రత్యామ్నాయ గదులు లేకపోవడంతో చేసేది లేక ఆ గదిలోనే వైద్యం చేస్తున్నారు. శ్లాబు ఏ క్షణాన కూలుతుందోనని సిబ్బంది, రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్రాన్ని దృష్టిలో ఉంచుకొని 2020లో నాడు నేడు కింద రూ.1.65కోట్లతో నూతన భవనానికి అప్పటి వైసిపి ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య, అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. 2022నాటికి నిర్మాణం పూర్తి చేయాల్సిన అయ్యప్ప కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ నిధులు లేమితో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పేషెంట్లు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

స్లాబ్‌పెచ్చులూడి ఇనుప ఊసలు వేలాడుతున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ మధుసూదనప్రసాద్

కిష్కిందపాలెంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కిష్కిందపాలెం గ్రామంలో కొక్కిలిగడ్డ ప్రభాకరరావుకు చెందిన పూరిల్లు ఆదివారం దగ్ధమైనది. ప్రమాదం విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

ప్రజాశక్తి - పర్చూరు

ఆరేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామంలో ఇంటి బయట ఆడుకుంటున్న ఆరేళ్ల చిన్నారిని అదే ప్రాంతానికి చెందిన 30ఏళ్ల యువకుడు ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు. ఎదురు ఇంట్లో పాపం ఉండటాన్ని గుర్తించిన తల్లి ఏమి జరిగిందని పాపను అడగడంతో జరిగిన విషయాన్ని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఇన్చార్జి ఎస్ఐ డి రత్నకుమారి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పెరుగుతున్న ఉల్లి ధరలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పెద్ద ఉల్లి ధరలు మళ్లీ క్రమ క్రమంగా పెరుగుతూ ఉన్నాయి. ప్రస్తుతం కేజీ రూ.50 ఉన్న ఉల్లి వ్యాపార దుకాణాల్లో పలుకుతుంది. గత ఏడాది ఒకానొక సమయంలో ధరలు పెరుగుతూ రూ.90 నుంచి రూ.వంద పలికాయి. అనంతరం ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో కొత్త పంట వచ్చిన తరువాత క్రమంగా ధరలు తగ్గుతూ కొత్త ఉల్లి రూ.100కు నాలుగు కేజీలు కూడా ఆటోల్లో సైతం గ్రామాల్లో ఇళ్ల వెంబడి తిరిగి అమ్మారు. దుకాణాల్లో సైతం అదే ధరకు ఉల్లి అమ్మారు. రైతులకు పచ్చి పంట వచ్చిన సమయంలో ధరలు దిగ కోసి మరి అమ్మారు. మళ్లీ మే నెల ప్రారంభం నుంచి క్రమంగా ఉల్లి ధరలు పెరుగుతూ రూ.100కు మూడు కేజీలు ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.100కు రెండు కేజీలు మాత్రమే ఇస్తున్నారు. ఈ ధరలతో రైతులు నష్టపోగా నిల్వ ఉంచిన వ్యాపారులు మాత్రం ప్రస్తుతం లబ్ధి పొందనున్నారు.

పెద్ద ఉల్లిపాయలు